# నవశకానికి నాంది

కె.ఆర్.కె. మోహన్



అది నగరంలో కొత్తగా తయారవుతున్న కాలనీ. రాష్ట్ర గృహనిర్మాణ సంస్థవారు, ఆ కాలనీలో అందంగా ఇళ్ళు నిర్మించారు. ఇళ్ళకి మధ్యలో సుమారు రెండెకరాల స్థలాన్ని, పిల్లల ఆటస్థలానికిగానూ, కమ్యూనిటీ హాలు కట్టుకోడానికిగానూ వదిలేశారు. ఆ ఖాళీస్థలంలో పెద్దపెద్ద చెట్లు ఎన్నెన్నో ఉన్నాయి. పల్లెటూరి వాతావరణాన్ని కల్పిస్తోంది. ఉద్యోగంకోసం, చదువులకోసం, నగరంలోకి వెళ్ళే ఆ కాలనీ వాసులకు, ఆ స్థలం చక్కని ప్రశాంతతని సమకూరుస్తోంది. సెలవు రోజుల్లో ముఖ్యంగా ఎండాకాలంలో, విద్యార్థులు ఆ స్థలంలోకి వెళ్ళి, చెట్ల నీడన కూర్చుని హాయిగా, ప్రశాంతంగా చదువుకుంటుంటారు. పనిలేనివారు ఓ మూల చెట్టుక్రింద చేరి పేకాట ఆడుకుంటారు. సాయంత్రం పూట ముసలాళ్లు అక్కడ కలుసుకుంటూ, అదే క్లబ్బుగా భావించుకుంటారు.

బృహత్తరమైన ఈ ఇళ్ళ సముదాయానికి, ఎవరైనా గొప్ప ప్రజానాయకుడిచేత ప్రారంభోత్సవం చేయిస్తే బాగుంటుందని భావించారు. అయితే ఎవరిని ఆహ్వానిస్తే బాగుంటుందో ఈ విషయం కమిటీ సభ్యుల ముందు చర్చకి పెట్టబడింది. ఆ మీటింగులో ఎన్నో తర్జనభర్జన లయ్యాక, ఎన్నెన్నో సూచనలు విన్నాక, చివరికి, ఢిల్లీలో ఉండే ప్రముఖ యువనాయకుడు ఉదయభానుని పిలవాలని నిర్ణయించారు. ఈ సూచన అందరికీ నచ్చింది. ఎందుకంటే ఉదయభాను ప్రభుత్వంలోనూ, ప్రభుత్వం వెలుపలా కూడా అమిత పలుకుబడీ, అధికారమూ ఉన్నవాడు. ఇంతలో మరికొందరు సభ్యులు మరో సూచన చేశారు. అదేమిటంటే, ఉదయభానుకి, చెట్లంటే మహా ఇష్టం. దేశంలో జనవాసాలకంటే, అరణ్యాలే ఎక్కువ ఉండాలంటాడు. ఊరూరా, వాడవాడా కూడా చెట్లు ఉండాలని సూచిస్తూ కనిపించిన ప్రతి వనంలోనూ పిట్టలని వేటాడుతుంటాడు. ఆయనకి చెట్లమీద ఉన్న సరదాకొద్దీ కొత్త కాలనీ ప్రారంభోత్సవంతోపాటు వనమహోత్సవ కార్యక్రమంకూడా జోడించి, ఆయనచేత ఒక మొక్కని పాతిస్తే బాగుంటుందని ఆ రెండో సూచన—ఈ సూచన అందరికీ మరీ మరీ నచ్చింది. "గృహ సముదాయానికి ప్రారంభోత్సవం అంటే, ఉదయభాను రాకపోవచ్చును కాని వన మహోత్సవము అంటే మాత్రం రెక్కలు కట్టుకుని విమానం మీద వాలుతాడు అని భావించారు. వాళ్లు ఇంక మీటింగులో తదుపరి కార్యక్రమం, ఉదయ భానుకి స్వాగత సన్నాహాలు, వన మహోత్సవానికి ఏర్పాట్లు మొదలైన విషయాలు చర్చించుకోవడంతో సరిపోయింది.

వారం రోజులు గడిచాయి.

ఆ రోజు ఉదయం పదిగంటలవేళ, నాలుగు వారీలలో కూలీవాళ్ళు, పారలూ, పలుగులూ గొడ్డళ్ళూ, తాళ్ళతో ఆ కాలనీలోని ఖాళీ స్థలంలో దిగారు. వాళ్ళ వెనుక ప్రభుత్వ జీపులో కొందరు ఆఫీసరూ దిగారు. మరి కొంచెం సేపట్లో ఒక బుల్ డోజర్ కూడా వచ్చింది. ఈ హడావుడి అంతా ఎందుకో అర్థం కాలేదు ఆ కాలనీవాసులకి. ఆశ్చర్యంగా అక్కడ చేరి చూస్తూండ సాగారు.

మరో అరగంటలో ఆ పని వాళ్లు దశాబ్దాలుగా అక్కడ పెరిగి, మహావృక్షాలుగా ఎదిగిన చెట్లని, సమూలంగా కొట్టివేయడం మొదలు పెట్టారు. అది ఎందుకో అర్థంకాక ఆ చర్యని ఆపుచేయలేక, అసహాయంగా చూస్తూండిపోయారు. మరో ప్రక్క నుంచి బుల్ డోజరు వచ్చి మిట్టపల్లాల్ని ఏకం చేయడం, చెట్లని పెళ్ళగించడం – మొదలు పెట్టింది.

మూడు రోజుల్లో ఆ ఖాళీ స్థలంలోని చెట్ల విధ్వంసం పరిపూర్తి అయింది ఆ విధ్వంసకాండలో కనీసం నూరు పైగా పెద్దవృక్షాలు బలి అయిపోయాయి. లంకలో హనుమంతుడు కూడా అంతటి విధ్వంసం చేసి ఉండడు. గడ్డిని కూడా పీకేసి, నేలని చదును చేశారు. ఆ

తర్వాత ఉదయభాను ఉపన్యసించడానికి వీలు ఎత్తయిన వేదిక కట్టారు. దానిమీద ఫ్ల లైట్సు ఏర్పాటు చేశారు. స్థలంలో అనేకచో స్థంభాలు పాతి, ఎలక్ట్రిక్ లైట్లూ, మైకు పెట్టడానికి ఏర్పాట్లు చేశారు అక్కడ అం పెళ్ళివారి హడావుడి లాగా ఉంది.

ఇంక, ఆ కాలనీలో, ఉదయభాను క వచ్చే రోడ్డుని మరమ్మత్తులు చేసి, కొత్త లాగా తయారు చే రు. ఆ మార్గంమీ , నగరంలో ఆయన కారు వచ్చే మార్గ మీదా, ఆర్చులు కట్టి, వాటిమీద స్వాగత నాలు రాశారు.

ఆ కాలనీవాసులకి మాత్రం అంతకా తమకి నీడ ఇచ్చి చల్లగా చూసిన చెట్లు డంతో, కన్నీళ్ళ పర్యంతం అయింది. ఆ బంధువులు పోయినట్లు బాధపడ్డారు వాళ్ళ

ఆరోజే ఉదయభాను నగరం చేరుకు నగరంలోని జనం చాలరన్నట్టు, వందలకొ లారీల నిండా, మందలు మందలుగా, చు ప్రక్కల గ్రామాలనుండి జనాన్ని మె కొచ్చారు.

ఉదయభాను వచ్చే మార్గం పొడవు తోరణాలు కట్టారు. స్థంభాల మీద జండా ఎగురవేశారు. ప్రభుత్వాధినేతలూ, ఆఫీస కాలుకాలిన పిల్లులలాగా తిరగసాగారు.

సాయంత్రం నాలుగున్నర అయింది. జ జయ ధ్వానాల మధ్య, ముందు ఉదయభ కారు, ఆ వెనక, ప్రభుత్వాధినేతల, ప్రముఖ కార్లు బయలుదేరాయి.

ఉదయభాను కారు కాలనీని సమీపించింది. అక్కడ, ఆయనకి అందమైన స్త్రీలు హారతులతో ఆహ్వానించారు. ఆయన కారు నుంచి దిగగానే నుదుట కుంకుమబొట్టు పెట్టారు. అలంకార శోభితమైన ఏనుగు, పుష్పమాలని ఆయన మెడలో వేసింది. ఆ తర్వాత అదే ఏనుగమీద ఆయనని మేళతాళాలతో బాజా భజంత్రీలతో, బ్యాండు మేళంతో, వేదిక వద్దకు తీసుకుపోయారు. ఆయన వేదిక చేరగానే, ఆయనని పూలమాలలతో ముంచెత్తారు.

తర్వాత సభాధ్యక్షులు ఉపన్యసించారు. "మహాజనులారా! సోదరసోదరీమణులారా! ఉదయభాను గారిని పరిచయం చేయడమంటే, సూర్యభగవానుని, దివిటీతో చూపించడమన్నమాట. శ్రీ ఉదయభానుగారు మన కాలనీలో ఒక మొక్కను నాటబోతుండడం, మనందరి అదృష్టం. మీరు శ్రీ ఉదయభానుగారి అమూల్య సందేశం వినడానికి ఆత్రుతగా ఉన్నారు కనుక ఇంతకి మించి నేనేమీ మాట్లాడను" అంటూ చప్పట్ల మధ్య కూర్చున్నారు ఆయన.

తర్వాత మిన్నుముట్టే కరతాళధ్వనుల మధ్య లేచి, జనానికి నమస్కారం పెట్టి, తమ గంభీరోపన్యాసాన్ని ప్రారంభించిన ఉదయభాను.

"మహాజనులారా! నా ఆలోచనలు మీ అందరికీ బాగా తెలుసు. కనుక ఎక్కువగా చెప్పవలసిన అవసరం లేదు. ఈనాడు మీకాలనీలో కొత్త ఇళ్ళ సముదాయానికి నేను ప్రారంభించబోతుండడం నాకు చాలా ఆనందంగా ఉంది. అంతకన్న ఆనందకరమైన విషయం. ఈ కార్యక్రమంలో వనమహోత్సవం కూడా ఉండడం. చెట్లని పెంచడం చాలా అవసరం. ఈ విషయం మన పూర్వులకి తెలిసినందువల్ల, వాళ్ళు వృక్షాలను బాగా పెంచేవారు. అందువల్ల వానలు కురిసేవి. పంటలు పండేవి. కరువు ఉండేది కాదు. మీరంతా కొట్టివేసే ప్రతి చెట్టుకు బదులుగా కనీసం పదిమొక్కలు నాటాలి. అప్పుడే మనదేశం సస్యశ్యామలంగా ఉంటుంది. ఇదే నా సందేశం" అంటూ ఉపన్యాసం ముగించారు.

ఆ తర్వాత, ఉదయభానుగారు కొత్త గృహ సముదాయానికి ప్రారంభోత్సవం చేసి, ఒక మొక్కను పాతి దానికి నీళ్ళు పోశారు. ఆ కార్యక్రమాన్ని ఫ్లాష్ లైట్లతో, ఫోటోలు తీశారు. డాక్యుమెంటరీ తీశారు. అంతటితో ఆసభ జయప్రదంగా ముగిసింది. జయ జయ ధ్వానాల మధ్య ఉదయభానుగారు తిరిగి వెళ్ళిపోయారు.

సభా కార్యక్రమమైతే దిగ్విజయంగా ముగిసింది. పోయినవి పోగా ఉదయభానుగారు పాతిన మొక్కని మర్నాటి నుంచి చూసిన వాళ్ళే లేరు-అది వారం తిరగకుండానే చచ్చిపోయింది, పోయిన వాటిని కలవడానికి. ✱


WITH BEST COMPLIMENTS FROM :

**Telukunta Ramulu & Son**

*Dealers in :* PAPER & BOARD

***1-3-204, MAHANKALI STREET***
***SECUNDERABAD-500 003.***

Phone : Off : 74021 Res : 76087